# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 397 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | గురువారం | 27-3 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు


-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


# బెట్టింగ్ యాప్స్ పై సిట్

## బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్

- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు
- ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన





హైదరాబాద్ మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):
బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు.

-మిగతా 2 లో



## ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు

- మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లు
- ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం

హైదరాబాద్, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ప్రధాన సబ్జెక్టు పరీక్షలు మార్చి 20వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఇంటర్మీడియట్

-మిగతా 2 లో

## రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

### 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



- త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు
- మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
- తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం
- అసెంబ్లీలో స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):
రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా

-మిగతా 2 లో



## కేటీఆర్ వర్సెస్ భట్టి

- అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం
- కమీషన్ లేనిదే పనులు కావడం లేదంటూ కేటీఆర్ ఆరోపణలు
- నిరూపించకపోతే.. క్షమాపణలు చెప్పాలని భట్టి డిమాండ్

హైదరాబాద్, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ..

-మిగతా 2 లో



## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

-స్పీకర్ సభ నడిపే తీరు ఇది కాదు
-మీడియాతో విపక్షనేత రాహుల్

న్యూఢిల్లీ, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):
లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ..

-మిగతా 2 లో



## కాళేశ్వరం ఎలావినియోగించాలో చూపిస్తాం


- చేతకాకపోతే తప్పుకోవడం మేలు
- దోచుకోవడం..దాచుకోవడం కాంగ్రెస్ నైజం
- ఎండిన పంటపొలాలను పరిశీలించిన జగదీష్ రెడ్డి

సూర్యాపేట, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):
కాంగ్రెస్ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి ఏమి లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. బుధవారం చివ్వెంల మండలం మొగ్గాయగూడెంలో ఎండిపోయిన పంట పొలాలను బీఆర్ఎస్ నేతలతో కలిసి జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సోయిలేకుండా ప్రవర్తిస్తోందని

-మిగతా 2 లో

## తెలంగాణలో నిరుద్యోగులకు వరంగా యువ వికాసం

### వందశాతం రాయితీతో రూ. 50 వేల యూనిట్లు




హైదరాబాద్, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):
తెలంగాణ రాష్ట్రంలో యువ వికాసం పథకం నిరుద్యోగులకు వరంగా మారింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు ప్రత్యేకంగా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. యువతకు స్వయం ఉపాధి కోసం సహాయం చే యడానికి ప్రభుత్వం వివిధ చర్యలను అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ జనాభా ప్రాతిపదికన యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

-మిగతా 2 లో



## భూ భారతి పై వాడీవేడి చర్చ

### ధరణి పేరుతో బీఆర్ఎస్ దగా చేసింది

- భూ భారతి కాదు..భూ హారతి అన్న పల్లా
- అందుకే ధరణిని బంగాళాఖాతంలోకి విసిరాం
- పల్లా వ్యాఖ్యలకు భట్టి ఘాటు సమాధానం
- వచ్చే ఎన్నికల్లో ధరణితో వెళ్లాలని పొంగులేటి సవాల్

హైదరాబాద్, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):
తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా

-మిగతా 2 లో

# బెట్టింగ్ యాప్స్ పై సిట్

(మొదటి తరువాయి)

అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వేస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఏక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మి.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ-ం వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ఎస్ నాయకుడు ముద్దాయి. మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడు తున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు. గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంతమాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను అని సీఎం పేర్కొన్నారు. మాకు తరతమ భేదాలు లేవని, పార్టీలకు అతీతంగా అభివృద్దికి సహకరిస్తామని అన్నారు.

# కేటీఆర్ వర్సెస్ భట్టి

(మొదటి తరువాయి)

స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధరణి ఓ దుర్మార్గమైన చట్టమంటూ డిప్యూటీ సీఎం భట్టి మండిపడ్డారు. పార్ట్-బీ పేరుతో భూములు దోచుకున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యమాలతో వచ్చిన చట్టాలను ఒక్క కలంపోటుతో వెనక్కు తీసుకెళ్లారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల్లో చెప్పాం .. చెప్పినట్టుగానే భూ భారతిని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

(మొదటి తరువాయి)

సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు- ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారని దుయ్యబట్టారు. ఆ ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్ కావడం దౌర్భాగ్యమని అన్నారు. లూజ్ సాయిల్, లూజ్ ఫౌండేషన్ మీద కాళేశ్వరాన్ని నిర్మించడం పెద్ద తప్పు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్‌రావును క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టి శీల పరీక్షను నిరూపించుకోవాలని పాల్వాయి హరీశ్ వ్యాఖ్యానించారు. కమిషన్ కె అంటే కాళేశ్వరం, కరెంటు కొనుగోళ్లు, కాకతీయ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చురకలంటించారు. శాసన సభలో నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికి లాబీలోకి వెళ్లి నిరసన తెలపడం సరికాదని ధ్వజమెత్తారు. సభ జరుగుతున్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని, లాబీల్లో ఫొటోలు తీసిన బిఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్షల్స్‌పై బిఆర్ఎస్ సభ్యులు దౌర్జన్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలతోనే బిఆర్ఎస్‌ను ప్రజలు అక్కడ కూర్చోబెట్టారని, బిఆర్ఎస్ నేత కవిత లిక్కర్ స్కామ్ చేయడంతోనే ఢిల్లీలో ప్రభుత్వం పోయిందని ఎద్దేవా చేశారు. సభలో బిఆర్ఎస్ కావాలని హంగామా చేసిందని, కావాలని లాబీల్లోకి వెళ్లి షో చేశారని దుయ్యబట్టారు.

# భూ భారతి పై వాడీవేడి చర్చ

(మొదటి తరువాయి)

రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు. ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బిఆర్ఎస్ ధరణిపేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యమ్నాయంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలకు మాకు అధికారం కట్టబెట్టారని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ధరణి వద్దని ఓటుతో ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. అన్ని వర్గాలతో చర్చించాకే భూభారతి తెచ్చామని అన్నారు. భూభారతి కాన్సెప్ట్ తో ఈసారి ఎన్నికలకు వెళ్తామని.. ధరణి కాన్సెప్ట్ తో బీఆర్ఎస్ నేతలు ఎన్నికలకు రాగలరా అంటూ మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తారో చూద్దామని అన్నారు. బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. వీఆర్ఏ వ్యవస్థను మళ్ళీ తీసుకొస్తామని.. వీఆర్ఏలు కావాలని ప్రజలు అడుగుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని మండిపడ్డారు పొంగులేటి. అసత్యాన్ని సత్యం చేసేందుకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారాస ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ఆ పార్టీని ఓడించారు. వీఆర్ఏ, వీఆర్వోలపై గత ప్రభుత్వం ఏవిధంగా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసు.

# ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు

(మొదటి తరువాయి)

పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవగా మార్చి 25తో అన్ని పరీక్షలు ముగిశాయి. తొలుత కొన్ని ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లడంతో హల్‌చల్ చేసినా ఆ తర్వాత సజావుగానే పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో అక్కడక్కడా కొందరు విద్యార్థులు కాపీ కొడుతూ డీబార్ అయినప్పటికీ సింహభాగం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇక ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. మూల్యాంకనం అనంతరం ఇంటర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేసే లక్ష్యంతో అధికారులున్నారు. ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అందువల్ల ఆ పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగానే ఫలితాలు వెల్లడించాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది. గతేడాది మార్చి 19వ తేదీకి పరీక్షలన్నీ పూర్తికాగా, ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు వెల్లడించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

# లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

(మొదటి తరువాయి)

'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పుడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోడీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో నిరుద్యోగులకు వరంగా యువ వికాసం

(మొదటి తరువాయి)

ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను కలెక్టర్లు మండలాలు, సంక్షేమ వర్గాల జనాభా ఆధారంగా యూనిట్లు మంజూరు చేయనున్నారు. రూ.50 వేల విలువైన యూనిట్లకు 100 శాతం రాయితీ కల్పిస్తారు. ఈ పథకం విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా అర్హులైన యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విధివిధానాలు ఇలా ఉన్నాయి. కుటుంబం నుంచి ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మొత్తం యూనిట్లలో 25 శాతం మహిళలకు.. దీనిలో వితంతు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి. తెలంగాణ ఉద్యమం, ఎస్సీ వర్గీకరణ పోరాటంలో పాల్గొన్నవారికి.. స్వయం ఉపాధిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. దరఖాస్తు ఫారమ్‌ను పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసి.. సంబంధిత పత్రాలను జతచేసి మున్సిపల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేయాలి. ఇటువంటి పథకాల ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించబడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షల రూపాయల కుటుంబ ఆదాయం, పట్టణాల్లో 2 లక్షల రూపాయల ఆదాయం ఉన్న వారు ఈ పథకంలో భాగస్వామి కావచ్చు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు కొన్ని ముఖ్యమైన పత్రాలు జతచేయాలి. వాటిలో రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలి.

# కాళేశ్వరం ఎలావినియోగించాలో చూపిస్తాం

(మొదటి తరువాయి)

అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ తీసుకున్నడు.. కానీ దానిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని విమర్శించారు. పాలన చేతగాక పోతే మాకు అప్పగించండి.. కాళేశ్వరం నీటిని ఏ విధంగా విడుదల చేయాలో చేసి చూపిస్తామని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కేసీఆర్ అద్భుతమైన ప్రణాళికతో తెలంగాణను భారతదేశంలోనే నెంబర్ వన్‌గా చేశాడని.. కాంగ్రెస్ వచ్చాక ఆర్థిక రంగం మొత్తం కుదేలై వెనకబడే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. ఈ ఏడాది ప్రజల ఖజానాకు రావాలసిన రూ.15 వేల కోట్ల డబ్బులు మీ జేబుల్లోకి పోయిందని స్పష్టంగా అర్థమవు తుందని ఆరోపించారు. తెలంగాణ కోసం కేసీఆర్ పడ్డ పదేళ్ల కష్టం నామరూపల్లె లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏండ్లలో అభివృద్ధి చేసి చూపిస్తే సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ తెలంగాణను నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం సాగునీరు ఇస్తే కొన్ని పొలాలైనా చేతికొచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రైతులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం.. చివరి పంటకు సాగుకైన నీటిని విడుదల చేయాలన్నారు.

## తెలుగు పంచాంగం 27/3/2025 గురువారం



సూర్యోదయం - సూర్యాస్తమయం:
సూర్యోదయం: 6:17
సూర్యాస్తమయం: 6:25
తిథి:
కృష్ణ పక్ష త్రయోదశి
మధ్యాహ్నం 1:13 నుండి మార్చి 28 మధ్యాహ్నం 3:22 వరకు
నక్షత్రం:
శతభిషం - మధ్యాహ్నం 12:06 నుండి మార్చి 28 మధ్యాహ్నం 2:39 వరకు
అశుభ సమయాలు (దోష కాలాలు):
రాహుకాలం: ఉదయం 1:50 నుండి 3:21 వరకు
యమగండం: ఉదయం 7:48 నుండి 9:18 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 10:14 నుండి 11:03 వరకు
మధ్యాహ్నం 2:42 నుండి 3:30 వరకు
వర్జ్యం: ఉదయం 10:02 నుండి 11:46 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు):
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:57 నుండి 12:47 వరకు
అమృతకాలం: రాత్రి 9:27 నుండి 11:12 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:38 నుండి 5:27 వరకు

# వడ్డెర గూడెం రోడ్డు సమస్య పరిష్కరించాలి



**డిండి, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అభివృద్ధి కోసం ప్రజల ఆకాంక్ష డిండి మండలంలోని వావిల్ కోల్ (వడ్డెర గూడెం) గ్రామ ప్రజలు తమ ఊరి రోడ్డు సమస్యలపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "తరతరాలుగా మా ఊరి రోడ్ల పరిస్థితి మారడం లేదు. మా సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు," అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బోనాల పండుగ వేడుకలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించినా, గ్రామ రోడ్ల దయనీయ పరిస్థితి ఆ ఆనందాన్ని తగ్గించిందని ప్రజలు వాపోయారు. గుంతలతో నిండిపోయిన రోడ్లు వర్షాకాలంలో పూర్తిగా బురదమయమై, వాహనాలకు తీవ్ర అంతరాయంగా మారినట్లు వారు వివరించారు. వాహనాలు ఎదురెదురుగా పోవడానికి కూడా వీలులేని పరిస్థితి గ్రామ అభివృద్ధి లోపాన్ని స్పష్టం చేస్తోంది. గ్రామాభివృద్ధికి అవసరమైన పటిష్ఠ చర్యలను తీసుకోవాలని గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. "మా ఊరి రోడ్లను సరిచేసి, వేడుకలను, ఇతర కార్యకలాపాలను సాఫీగా జరుపుకునే పరిస్థితులు కల్పించండి" అని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి గ్రామ ప్రముఖులు ఓర్సుముత్యాలు, సర్పంచి వెంకటయ్య, బత్తుల శీను, లక్ష్మీనారాయణ, గణేష్ తదితరులు పాల్గొని ప్రజలకు మద్దతు తెలిపారు. "గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి మద్దతు అవసరం," అని వారు పేర్కొన్నారు. సమిష్టి కృషి ద్వారా ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని నిపుణులు సూచిస్తున్నారు. పిటిషన్‌ల దాఖలు, మీడియా ద్వారా సమస్యలపై అవగాహన కల్పించడం వంటి చర్యలు గ్రామాభివృద్ధి దిశగా పటిష్ఠ మార్గాలుగా నిలుస్తాయి.

## అయ్యప్ప స్వామీ దేవాలయాన్ని దర్శించుకున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి




**నందిగామ, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నందిగామ మండలంలోని నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకున్న విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామీ ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని స్వామీ వారిని కోరుకోవడం జరిగింది. నూతన దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి శబరిమల దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కంఠారు రాజు వారు తంత్రి రావడం భక్తులకు ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్,మోహన్ సింగ్,చేగు సుధాకర్, కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మిద్దె గణేష్, మల్ చలం మురళి,చౌదరి గూడ మండల అధ్యక్షులు గడ్డమిది రాజు,బాల్ రెడ్డి, చెట్ల వెంకటేష్,బోయ అశోక్,రంగన్న గౌడ్, అనిల్ గౌడ్ స్వామీ, శ్రీనివాస్ చారి,శ్రీరామ్ రెడ్డి, బంటారం వెంకటేష్ గౌడ్,సుమన్ గౌడ్,శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

## సారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు
**-ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి**





**కల్వకుర్తి, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి సర్కిల్ పరిధిలోని చారకొండ,గోకారం,రామాపురం గ్రామాల్లో నాటు సారా తయారీ కేంద్రాలపై మహబూబ్ నగర్ ఎన్ఫోర్స్మెంట్,కల్వకుర్తి ఎక్సైజ్ టీమ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.. సారా అమ్ముతున్న వారిపై దాడులు చేసి 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి,10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు.గోకారం గ్రామానికి చెందిన ఇద్దరి మహిళలపై కేసులు నమోదు చేశామని వెల్లడించారు.వచ్చే నెలలో జరగనున్న సిరసనగండ్ల జాతరలోనాటు సారా తయారీ లేదా విక్రయాలు జరిపితే కఠిన చర్యలు ఉంటాయని సీఐ హెచ్చరించారు. దాడులలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై కృష్ణ,సిబ్బంది నర్సింహ,రుక్యా,భీమమ్మ,రఘు,నార్య,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూట్రిషన్ కిట్టు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**కల్వకుర్తి, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో బుధవారం న్యూట్రిషన్ కిట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్,జిల్లా వైద్యాధికారి స్వరాజ్య లక్ష్మి విచ్చేసి న్యూట్రిషన్ కిట్టు పంపిణీ ప్రారంభించారు. తదనంతరం వారు మాట్లాడుతూ జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం, వందరోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమం, నిశ్చయ మిత్రాగా ఒప్పందం చేసుకున్న నాట్కో ఫార్మాసిటికల్ కంపెనీ, పోషకాహార ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ భీమా నాయక్, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ శివరాం,ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ బ్లేసీ, క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ రాజశేఖర్ ,, నాట్కో సంస్థ ప్రతినిధి డాక్టర్ మదన్ మోహన్, డిపిఓ రేణయ్య,పి.హెచ్.సి వైద్యాధికారులు శ్రీనివాస్,పర్యవేక్షణ సిబ్బంది, ఆరిఫ్ ఖాన్, శరత్, శ్రీనుశేఖర్ గౌడ్, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది, వివిధ ప్రాంతాల క్షయ రోగులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి 1వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**తలకొండపల్లి, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తలకొండపల్లి మండల కేంద్రంలోని 1వ వార్డులో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం 5 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపట్టబడింది. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యమవుతుంది. గ్రామాల అభివృద్ధి కోసం మహర్దశను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉంది," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీపీసీ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మైసయ్య, కుమారి ఆంజనేయులు, పెరుమాండ్ల సురేష్, మహేష్, జంగయ్య, పవన్, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయం ప్రారంభోత్సవంలో భాగంగా ధ్వజస్తంబాన్ని దర్శించుకున్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**కొత్తూరు, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొత్తూరు లో అయ్యప్ప దేవాలయం ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజుల క్రితం ధ్వజ స్తంబాన్ని ప్రతిష్టించడం జరిగింది. ఈరోజు ధ్వజస్తంబాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి దర్శించుకుని,స్వామి వారి కొత్తూరు పొందారు.వారితో పాటు దేపల్లి అశోక్ గౌడ్ స్వామి,సత్యనారాయణ,వేణు గోపాల్ చారి,కుమార స్వామి,నర్సింహా గౌడ్,వెంకటేష్,రాజేంద్ర ప్రసాద్,లింగం గౌడ్,శ్యామ్ స్వామి,రాజు స్వామి తదితరులు పాల్గొన్నారు. శ్రీ శ్రీ శ్రీ సతీషన్ నాయర్ గురుస్వామి నేతృత్వంలో గుడి ప్రారంభించడం జరిగిందని శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.స్వామి వారి ఆశీస్సులు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని,నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

## దివ్యాంగుల బస్సు పాసుల రిన్యూవల్ చేయించిన కోటి రాథోడ్




**మంచాల, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగాపూర్ గ్రామానికి చెందిన కోటి రాథోడ్ దివ్యాంగుల కోసం చేసిన సేవలు ప్రశంసనీయమైనవి. అతని ఆధ్వర్యంలో 30 మంది దివ్యాంగుల బస్సు పాసులను విజయవంతంగా రిన్యూవల్ చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమం హైదరాబాద్ డిపో ఆర్టీసీ అధికారి అంజయ్య పర్యవేక్షణలో నెరవేరింది. గ్రామస్తుల కోసం అవసరమైన బస్సు పాసులు అంజయ్య గారి సహకారంతో అందజేయబడటం గ్రామ ప్రజలకెంతో ఉపయుక్తంగా నిలిచింది. ఈ విధమైన ప్రయత్నాలు, సమాజంలోని ప్రతి వర్గానికి తగిన ప్రాధాన్యతనివ్వడం ద్వారా సమాన అవకాశాలను అందించడానికి దారితీయవచ్చు.

# పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి
**-సీఐ శివప్రసాద్**



**కడ్తాల్, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పండుగలను అందరూ కలిసి మెలిసి ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కడ్తాల్ పోలీస్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ అన్నారు. రంజాన్, ఉగాది పండుగలను పురస్కరించుకొని బుధవారం కడ్తాల్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ శివప్రసాద్ అధ్వర్యంలో శాంతి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. రంజాన్, ఉగాది పండుగలు వెనువెంటనే ఉన్నందున హిందూ ముస్లింలు కలిసికట్టుగా జరుపుకోవాలని సూచించారు. పండుగల సమయంలో ఒకరినొకరు గౌరవించుకోవాలని, దీంతో అందరి మధ్య సోదర భావం మరింత పెంపొందుతుందని తెలిపారు. దేవాలయాలు, మసీదుల వద్ద పూజలు, ప్రార్థనలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ అనంద్, మాజీ సర్పంచులు లక్ష్మి నరసింహ రెడ్డి, తులసి రామ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, హైమద్ జానీ , గౌస్, మహేష్, జంగిర్ అలీ, రెడ్యా నాయక్, భగీరథ్, ఇర్షద్, పోలీస్ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు

## సిపిఎం ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ

**హైదరాబాద్ మార్చి 26/ (నీలగిరి ఎక్స్ ప్రెస్)..**
సిపిఎం ఆవాస్ నాంపల్లి కమిటీల ఆధ్వర్యంలో హైమద్ డివిజన్లో రంజాన్ సందర్భంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం వెంకటేష్ AIPSO నగర కార్యదర్శి జె కె శ్రీనివాస్. డివైఎఫ్ఐ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి .జావీద్ .ఆవాజ్ అలీ భాయ్. హర్షద్ భాయ్. పార్టీ సభ్యులు శంకర్ .కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముద్విన్ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వనమహోత్సవ వేడుకలు

**కడ్తాల్, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కడ్తాల మండలంలోని ముద్విన్ గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు వనమహోత్సవం (చెట్లల పండుగ ) కార్యక్రమం జరుపుకున్నారు. ఇందులో భాగంగా అయ్యాసాగర్ క్షేత్రంలో కుటుంబ సభ్యులతో ఘనంగా జరుపుకున్నారు. ఈ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు అర్థం లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్య సాగర క్షేత్రంలోని వీరభద్ర స్వామి, శివాలయాలను దర్శించుకుని అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుటుంబ సభ్యులు పిల్లాపాపలతో కలిసి వన భోజనం చేశారు. ఈ సందర్భంగా ముద్విన్ గ్రామంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కోరారు. అదేవిధంగా కడ్తాల్ పట్టణంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని



పలువురు పేర్కొన్నారు. అనంతరం ప్రతి ఇంటి నుంచి చందాల రూపంలో డబ్బులు జమ చేసి ఆర్యవైశ్యుల ఆలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ చైర్మన్ రవికుమార్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు అర్థం వాసుదేవ్ గుప్త, చింతల వెంకటయ్య గుప్తా, అర్థం చంద్రయ్య గుప్తా, శేఖర్, మురళి, అర్థం అమరేష్, శ్రీను, చింతల వెంకటయ్య, చింతల శ్రీను, అర్థం యాదయ్య, బెజవాడ యాదయ్య, ప్రకాష్, వేముల రమేష్, అనిల్, అందుగుల రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

మమ్మల్ని సంప్రదించడానికి:

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# నవోదయ ఫలితాల్లో మెరిసిన యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు





-నవోదయ విద్యాలయ ఫలితాల్లో 14 మందికి సీట్లు
-ప్రపంచంలో శక్తివంతమైనది కేవలం విద్య ఒక్కటే
-చిన్నపిల్లలు ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలి
-గ్రామీణ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే తమ లక్ష్యం
-ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ బాలరాజ్
-యూనివర్సల్ కోచింగ్ సెంటర్ కు వెల్లువెత్తుతున్న అభినందనలు

**ఇబ్రహీంపట్నం, మార్చి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నవోదయ విద్యాలయ ఫలితాల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నవోదయ విద్యాలయ విడుదల చేసిన ఫలితాల్లో యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ పొందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ బాలరాజ్ తెలిపారు. మొత్తం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి 14 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాల ఉచిత విద్యకు ఎంపికయ్యారని తెలిపారు. యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో కోచింగ్ పొందిన ఎం.అక్షర, మైతిలి, శ్రీలక్ష్మిప్రియ, లాస్య, తేజశ్రీ, యష్విత, సాయిప్రణవి, కె.అక్షర, రోహన్ కుమార్, శ్రీకర్, సాయిచరణ్, అశ్విన్, అనిరుద్, కుషాల్ కుమార్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి సీట్లు సాధించారు. నవోదయ విద్యాలయ ఫలితాల విడుదల అనంతరం బుధవారం ఇబ్రహీంపట్నం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ లో సీట్లు సాధించిన విద్యార్థులను డైరెక్టర్ ఎ బాలరాజ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వీరంతా కార్పొరేట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులతో పోటీపడి మరీ సీట్లు సాధించారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ కనబడటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ పనిచేస్తుందని చెప్పారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేస్తూ అన్ని విధాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించాలనే ఉద్దేశంతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు ధీటుగా నాణ్యమైన విద్యను తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి అందిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఇబ్రహీంపట్నంలో గత 6 సంవత్సరాల నుండి తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ అద్భుత రీతిలో విద్యార్థులను విజయకేతనం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఒక చక్కటి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో తక్కువ ఫీజుతో నవోదయ కోచింగ్ ను ఇస్తున్నట్లు వివరించారు. ప్రతి సంవత్సరం అత్యధిక సీట్లతో తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ముంధంజలో దూసుకెళ్తుందన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. చిన్నపిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే విధంగా విద్యాభోధన కొనసాగుతుందని ఆయన వివరించారు. విద్యార్థులు మరింతగా కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నవోదయ విద్యాలయ ఫలితాల్లో సీట్లు సాధించిన 14 మంది విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా పేద విద్యార్థులను అన్ని విధాలా తీర్చిధిద్దుతున్నట్లు డైరెక్టర్ ఎ.బాలరాజ్ తెలిపారు. సీట్లు సాధించిన చిన్నపిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఈ సంవత్సరం నవోదయ, సైనిక్ తరగతులు జూన్ మొదటి వారం నుండి ప్రారంభవుతాయని తెలిపారు. వివరాలకు 6302224279, 8885481117 సంప్రదించాలని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ధనంజయ్, విష్ణు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్కి రావుల పరామార్శ

-పలువురు ముస్లిం పెద్దలకు రావుల రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**వనపర్తి,మార్చి 26( నీలగిరి ఎక్స ప్రెస్):**





పట్టణములో రావుల చంద్రశేఖరరెడ్డి మాజీ ఎం.పి విస్తృతంగా పర్యటించారు. ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స తీసుకోని విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బి.లక్ష్మయ్య ని వారి స్వగృహంలో కలుసుకొని రావుల చంద్రశేఖరరెడ్డి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్లిం పెద్దలు సయ్యద్.అత్తావుల్లా,బాబర్(హరుణ్ రషీద్)వాళ్ళ ఇంటికి వెళ్లి వారిని సన్మానించి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అయన వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్,బండారు.కృష్ణ, ఉంగ్లాం. తిరుమల్,ప్రేమ్ నాథ్ రెడ్డి,బీచుపల్లి యాదవ్,డాక్టర్. డ్యానియాల్ ,నందిమల్ల. రమేష్,ఎం.డి.గౌస్, వహీద్,చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.

# అక్రమ వసూలు చేసిన వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవు

షాద్ నగర్ సబ్ డివిజన్ సహాయ పర్యవేక్షకులు రవికుమార్.

**షాద్ నగర్, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

పోస్ట్ ఆఫీస్ పేరుతో నకిలీ పాస్ పుస్తకాల అమ్మకం చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని షాద్ నగర్ సబ్ డివిజన్ సహాయ పర్యవేక్షకులు రవికుమార్ అన్నారు. ఫరక్ నగర్ మండల పరిధిలోని గ్రామాల అమాయక ప్రజల దగ్గర అక్రమ వసూళ్లు చేస్తున్నారని విషయాన్ని మీడియా గ్రూపులో చూసి స్పందించారు. నకిలీ పాసు పుస్తకాల అమ్మకం ఎవరు చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోస్ట్ ఆఫీస్ కార్యాలయం సంబంధించి ఎవరైనా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. జరిగిన సంఘటనపై వనపర్తి సూపరింటెండెంట్ భూమన్నకు వివరించినట్లు తెలిపారు.

# ధనకుంట వివాదం పై న్యాయ పరంగా చర్యలకు వినతి

**డిండి, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బలుమల ప్రేమ్ కుమార్ గ్రామ అభివృద్ధి సంబంధించి మరుగునపడి ఉన్న ధనకుంట సమస్యను తెరపైకి తెచ్చారు. 1940-50 మధ్య కాలంలో ధనకుంట ప్రాంతాన్ని సర్వే నెంబర్ 14 కింద 29.19 ఎకరాల నీటి నిల్వ కుంటగా గుర్తించినట్లు పాత పట్టాలో ప్రస్తావన ఉన్నదని ఆయన వివరించారు. అయితే, ఈ చరిత్ర మరింత వెనకకు వెళ్లిపోతుంది. సర్వే నెంబర్ 35 కింద కూడా ఈ స్థలాన్ని గుంటగానే పేర్కొనడం జరిగింది. డిండి ప్రాజెక్టు ప్రారంభానికి దాదాపు రెండు నుంచి మూడు శతాబ్దాల కిందటే ధనకుంట ప్రాంతం అనేక గ్రామాలకు నీటిని నిలువ చేసి పంటల సాగు కోసం పంపించే ప్రధాన వనరుగా నిలిచింది. అప్పట్లో రైతులు ధనకుంట అందించిన ఈ నీటి వనరుతో సకాలంలో సాగు చేస్తూ క్షేమంగా ఉన్నారు. అయితే, కాలచక్రం మారుతున్న కొద్దీ, రాజకీయాల ఒత్తిడులు



పెరుగుతున్నందున, స్థానికస్థాయి వ్యక్తులు ధనకుంటను తమ స్వార్థ ప్రయోజనాల కోసం కబ్జా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమ భూకబ్జాతో దాదాపు 300-500 ఎకరాల నీటి పారుదల ఆగిపోయింది. ధనకుంట గురించి ఇటీవలి కాలంలో పత్రికా కథనాల్లో ప్రస్తావన వచ్చినప్పటికీ, సమస్యను పరిష్కరించే దిశలో గట్టివైపు చర్యలు కనిపించలేదు. ఒకప్పుడు నీటిని కాలువల ద్వారా పంపించేందుకు ఏర్పాటు చేసిన వ్యవస్థలను కూడా ధ్వంసం చేయడం వల్ల ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారు. మరింత ఆందోళనకరంగా, ఈ భూమిని బ్లాకులుగా మార్చి, రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు ఉపయోగించారని పేర్కొన్నారు. మానవీయ విలువలతో కూడిన అభివృద్ధి చట్రంలో ధనకుంట స్థానాన్ని పునరుద్ధరించాలని బలుమల ప్రేమ్ కుమార్ కోరుకుంటున్నారు. ఎమ్మార్వో వెంటనే విచారణ జరిపి, ధనకుంట విలువను పునరుద్ధరించే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ం

# మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రికరణలో మద్దతు

**వెల్దండ,మార్చి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

2024-2025 ఆర్థిక సంవత్సరంలో మహిళా రైతుల కోసం ఉపమిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ (ఎస్ఎంఎఎం) పథకంలో 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లకు బడ్జెట్ కేటాయించబడింది. మండల పరిధిలో 16 యూనిట్లు, రూ. 2.32 లక్షలతో రైతులకు అందజేయబడి, ఉపకరణాలు అందించడం జరుగుతుంది. ఈ పథకం క్రింద మహిళా రైతులకు బ్యాటరీ స్ప్రేయర్లు (5), తైవాన్ స్ప్రేయర్లు (5), రోటో వీటర్లు (2), స్పీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్లర్ (1), కల్టివేటర్ ఎం.బి. ఫ్లావ్ (కేజీవిఎల్-3) వంటి వ్యవసాయ పనిముట్లు అందించబడతాయి. రాయితీ పొందడానికి మహిళల పేరు మీద భూమి నమోదు ఉండాలి. అదేవిధంగా, దరఖాస్తు చేసుకునే వారు భూమి పాస్‌బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్‌సీ వంటి సంబంధిత పత్రాలు కలిగి ఉండాలి. ఈ పథకం కింద దరఖాస్తులు ఈనెల 26వ తేదీ లోపల సమర్పించాలని, ఆసక్తిగల మహిళా రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి శోభారాణి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు గణేష్, సురేష్ తెలిపారు.

# ఎల్బీనగర్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం





## -అధ్యక్షులు కొత్త రవి గుప్తా

**ఎల్బీనగర్,మార్చి 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఎల్బీనగర్ భాగ్యనగర్ ఫంక్షన్ ఎల్బీనగర్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిలు కొత్త రవి గుప్తా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా వాసవి కన్యకా పరమేశ్వరి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం అమ్మవారి ప్రార్థన గీతంతో వేడుకలన ప్రారంభించారు. ప్రమాణ స్వీకార మహోత్సవం చోప్పవరపు నాగభూషణం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ చింతల రవికుమార్ గుప్తా , రాష్ట్ర కార్యదర్శి అర్థం లక్ష్మయ్య గుప్తా , రాష్ట్ర ఈసీ నెంబర్ యాక్టర్ పసునూరి శ్రీనివాస్ గుప్తా , రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు తాడేపల్లి వెంకటేశం గుప్తా , రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గంద సురేష్ గుప్తా , ప్రధాన కార్యదర్శి బిళ్ళ కంటి కిరణ్ గుప్తా , కోశాధికారి వనపర్తి బద్రీనాథ్ గుప్తా, అడిషనల్ సెక్రెటరీ శ్రీనివాస్ గుప్తా,రంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొక్కొండ చంద్రశేఖర్ గుప్త, జిల్లా మహిళా అధ్యక్షురాలు దుద్దుల రమాదేవి గుప్తా మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆలంపల్లి పల్లవి గుప్తా , జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ బచ్చు మహేష్ గుప్తా , సరూర్నగర్ మండల మాజీ అధ్యక్షులు మనసాని కృష్ణ కిషోర్ గుప్తా , ముఖ్య సలహాదారులు మంచికంట రమేష్ గుప్తా , తాడేపల్లి బిక్షపతి గుప్తా, గుండ్ల యాదగిరిగుట్ట , ఊర విష్ణుగుప్త , గోపాల విష్ణు గుప్తా , ఉప్పల కృష్ణ గుప్తా , కౌకుంట్ల లక్ష్మయ్య గుప్తా , వీర బొమ్మ విట్టలయ్య గుప్తా. సుమారు 600 మంది ఆర్యవైశ్య సోదర సోదరీమణులు మరియు శ్రేయోభిలాషులు తదితరులు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. గౌరవ అధ్యక్షులు గా ఉప్పల శ్రీనాథ్ గుప్తా అధ్యక్షులు కొత్త రవి గుప్తా ప్రధాన కార్యదర్శి జే ఆర్ రవీందర్ గుప్తా ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నిచ్చెనమిట్ల సురేష్ గుప్తా మోగడం పల్లి ప్రవీణ్ గుప్తా మంచి కంటి రాహుల్ గుప్తా వీ ఆర్వో లుగా ఉప్పల నగేష్ గుప్తా నందిగామ లక్ష్మీనారాయణ గుప్తా గంద మనోహర్ గుప్తా కేతవరపు రమణ గుప్తా ఉపాధ్యక్షులుగా
మరియాల రాజు గుప్తా కాసం నాగరాజు గుప్తా బెజగం నాగభూషణం గుప్తా గోపారపు శ్రీనివాస్ గుప్తా కొత్తమాసు ఈశ్వర్ గుప్తా రేపాక లక్ష్మీనారాయణ గుప్తా చెల్లా నాగయ్య గుప్తా ఉత్కూరి పురుషోత్తం గుప్త విడియాల కేశవులు గుప్తా కస్పా రాజేశ్వర్ గుప్తా వనపర్తి శ్రీనివాస్ గుప్తా ఉడుతా శ్రీనివాస్ గుప్తా తేలుకుంట్ల అశోక్ కుమార్ గుప్తా చిలువేరు చంద్రశేఖర్ గుప్తా యాదా సంతోష్ గుప్తా వరిశెట్టి సంతోష్ కుమార్ గుప్తా స్వరాభి అంజిబాబు గుప్తా చొప్పవరపు పవన్ కుమార్ గుప్తా పోలిశెట్టి మల్లికార్జున గుప్తా సహాయ కార్యదర్శిలుగా పసుపుల వీరేశం గుప్తా కొరివి జగన్ గుప్తా బండారు లక్ష్మయ్య గుప్తా సోమా చంద్రమౌళి గుప్తా దాచుపల్లి రమేష్ గుప్తా బొమ్మిడి సత్యం గుప్తా రంగా చెన్నకేశవ గుప్తా చిత్తలూరు హరిబాబు గుప్తా వీరబొమ్మ ప్రవీణ్ కుమార్ గుప్త నగిశెట్టి రమేష్ గుప్తా చందా వినోద్ గుప్తా గజ్జల రాంబాబు గుప్తా మరియాల శ్రీనివాస్ గుప్తా గాలి లక్ష్మణ్ గుప్తా ఎలుకంటి రవీందర్ గుప్తా కార్యవర్గ సభ్యులుగా పోలిశెట్టి శ్రీనివాస్ గుప్తా తడకమల నరసింహులు గుప్తా గౌరు మల్లేష్ గుప్తా ఎలిమినేడు ఆంజనేయులు గుప్తా కందుకూరి రామ్మూర్తి గుప్తా కండెర్ రమణయ్య గుప్తా ఉప్పల అనిల్ కుమార్ గుప్తా గంధత్ చంద్ర గుప్తా శివ అంజయ్య గుప్తా మిర్యాల వెంకటేశం గుప్తా యువజన సంఘం అధ్యక్షులుగా మైలవరపు సంపత్ కుమార్ గుప్తా ప్రధాన కార్యదర్శి చీకటిమల్ల సందీప్ కుమార్ గుప్తా కోశాధికారి పసునూరి అంజయ్య కుమార్ గుప్తా కార్యనిర్వాహక కార్యదర్శిగా దాద విజయకుమార్ గుప్తా జయారపు సాయికుమార్ గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ఎల్బీనగర్ అధ్యక్షులు కొత్త రవి మాట్లాడుతూ...మొదటిగా హెల్త్ కేర్ గురించి ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట ఈ హెల్త్ కేర్ కొరకు మన ఎల్బీనగర్ లో ఉన్న ఆర్యవైశ్య వైద్యులను సంప్రదించి వారి సలహా సూచనలు మేరకు కార్యక్రమంలు చేస్తామని, ఇక విద్య విషయానికి వస్తే పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయుట ఎగ్జాంపుల్ నోట్ బుక్స్ టెస్ట్ బుక్స్ ఇదే కాకుండా ఉపాధ్యాయుల సహకారంతో ప్రతిభావంతులైన ఆర్యవైశ్య విద్యార్థులకు పురస్కారాలు అందజేశతమని, విద్యా వైద్యం తర్వాత వివాహం
వివాహ విషయానికి వస్తే మేము ఇప్పటికే రంగారెడ్డి జిల్లా తరఫున సుమారు 8000 మంది తోటి ఒక వాట్సప్ గ్రూప్ లు తయారు చేయడం జరిగింది అవసరమైన చోట అన్ని విధాలుగా ఆలోచన చేసి మన సంఘ సభ్యుల సహకారంతో ఉచిత వివాహం జరిపించడం , పెన్షన్స్ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ కి వృద్ధాప్య పింఛన్లు అనౌన్స్ చేయడం జరిగింది. మన సంఘంలో ఎవరికైనా అవసరమైతే వాళ్లని ఎంక్వయిరీ చేసి పెన్షన్ ఇప్పించడం జరుగుతుంది, రాజకీయ విషయానికొస్తే మన సంఘంలో ఎవరైనా పోటీ చేయడానికి ముందుకు వస్తే వాళ్లకి మేము ముందుండి మేమందరం ఏ పార్టీలో ఉన్నా మన సంఘ సభ్యులకు పూర్తి మద్దతు తెలియజేస్తాం అని తెలిపారు. సేవా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగడానికి ఆర్యవైశ్యులు అందరూ ముందుండి నన్ను ఆశీర్వదించాలి అని అన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.
చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# జెల్ల బాలమ్మ కుటుంబానికి రవీంద్ర కుమార్ పరామర్శ



**దేవరకొండ, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎస్టీవో ఆఫీసర్ జెల్ల సత్తయ్య భార్య జెల్ల బాలమ్మ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమైంది. ఈ విషాద వార్త స్థానికంగా తీవ్రంగా కలచివేసింది. నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మరియు దేవరకొండ మాజీ శాసన సభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్ స్వయంగా గ్రామానికి చేరుకుని, జెల్ల కుటుంబానికి పరామర్శలను తెలియజేశారు. ఆయన జెల్ల కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పుతూ, జెల్ల బాలమ్మ సేవలు మరియు వ్యక్తిత్వాన్ని స్మరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు గోపాల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కడారి సైదులు యాదవ్, జూలూరు వెంకటయ్య గౌడ్, జూలూరు రమేష్ గౌడ్, జెల్ల రాజు, గుండాల వెంకట్ యాదవ్, జబ్బు ఉమ్మయ్య యాదవ్, జేపి, కడారి మల్లేష్ యాదవ్, బాబా, గుంటోజు రాజు, నేనావత్ నాగార్జున, గొట్టుముక్కల శివ తదితర బంధువులు మరియు స్నేహితులు పాల్గొన్నారు.

# వెల్దండలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**వెల్దండ, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలోని పంచాయతీ ప్రాంగణంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం సంక్షేమ పథకాల అమలులో ముందడుగు అంటూ ప్రశంసలు పొందింది. ఈ కార్యక్రమంలో అధికారులు, విలేఖరులతో పాటు, వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఎర్ర శీను, పర్వత్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కొయ్యల పుల్లయ్య, రషీద్, కిష్టాలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాత పారాయణం





**కర్మన్ ఘాట్, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో గోవిందు శ్రీనివాస్ అనిత దంపతుల నివాసంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాత పారాయణం కార్యక్రమం భక్తి ప్రపత్తులతో నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమం 100వ పారాయణాన్ని ప్రత్యేకతగా చాటుకుంది. అమ్మవారి పారాయణానికి హాజరైన మహిళలందరూ కలిసి ఆధ్యాత్మిక భావజాలాన్ని చాటుతూ పారాయణ బుక్కులను ఆవిష్కరించారు. ఈ బుక్కుల ఆవిష్కరణ కార్యక్రమం భక్తి జ్యోతిని ప్రగాఢంగా వెలుగులోనికి తెచ్చింది. అనంతరం పారాయణంలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది, ఇది సమాజ స్ఫూర్తికి ఒక సాక్ష్యం. ఈ కార్యక్రమానికి సంఘంలోని ప్రముఖులు హాజరై, భక్తి కార్యక్రమానికి మరింత దైవీయతను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కొండూరు విజయలక్ష్మి, కార్యదర్శి తెరటిపల్లి విజయలక్ష్మి , కోశాధికారి గోనూరు భారతి , ఆర్గనైజింగ్ సెక్రటరీ గుబ్బ శ్రీలక్ష్మి , జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల రోజ, ఆర్య వైశ్య సంఘం సెక్రటరీ ఆకుల రమాకాంత్ , ట్రెజరర్ గుబ్బ లింగేష్ , రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బిల్లకంటి కిరణ్ కుమార్, చంపాపేట్ జనరల్ సెక్రటరీ బచ్చు మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యరూపణతో భక్తుల మధ్య ఐకమత్యాన్ని ప్రతిబింబిస్తూ శ్రీవాసవి మాత ఆరాధనకు విశిష్ట స్థానం లభించింది. ఆర్యవైశ్య మహిళా సంఘం అందించిన ఈ సేవలు భక్తి మరియు సామాజిక ఐక్యతకు మార్గదర్శకంగా నిలుస్తాయి. రాబోయే పారాయణలు కూడా అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలియజేశారు.

# మహిళా అనుమానాస్పద మృతి



**పెబ్బేర్,మార్చి 26 (నీలగిరి ఎక్స ప్రెస్):**
పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామం ఎబిడి లిక్కర్ కంపెనీ సమీపంలో ఒక మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది.బుధవారం తెల్లవారుజామున ఇటిక్యాల మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గొల్ల మద్దిలేటి పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఎదుట లొంగి పోయాడు. ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి క్లూస్ టీమ్ ను పిలిపించి సంఘటనా స్థలానికి నిందితుడు మద్దిలేటి తో పాటు చేరుకుని విచారణతో పాటు కేసు రీకన్స్ట్రక్షన్ చేసారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం వనపర్తి మండలం పెద్ద గూడెం గ్రామానికి చెందిన గొల్ల మణెమ్మ అంగన్వాడి ఆయా (35)తో నిందితునికి గత ఐదు సంవత్సరాలుగా అక్రమ సంబంధం ఉందని, అదే క్రమంలో మంగళవారం రాత్రి ఇద్దరూ కలుసుకున్నట్లు నిందితుడు తెలిపారు. సదరు మహిళ మద్యం మత్తులో ఉన్నప్పుడు ఇద్దరు శారీరకంగా కలిసినప్పుడు వెక్కిళ్లు వచ్చి స్పృహ కోల్పోయిందని, తేరుకునే లోపు నోట్లో నుండి నురగలు వచ్చి అచేతనంగా పడి ఉందని నిందితుడు తెలిపారు. సీఐ రాంబాబు సమక్షంలో విచారించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

# ఐపీఎల్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి.





-పట్టణాలలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి.
-జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను, మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలి.
-ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి.
-జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం లో జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్



**వనపర్తి,మార్చి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** శాంతి భద్రతలను పరిరక్షణ ప్రతి ఒక్క పోలీసు ప్రధాన లక్ష్యంగా పట్టణంలో మరింత ఉత్సాహంగా పనిచేయాలని జిల్లాఎస్పీ శ్రీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు. బెట్టింగ్,లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది ప్రజలతో మమేకంగా ఉంటూ సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల ను పూర్తిగా రూపుమాపాలని వారిని అరికట్టే దిశగా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ తప్పనిసరి అని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు విధులలో ఉన్నప్పుడు యూనిఫామ్ ని ధరించి ఉండాలని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అవినీతికి దూరంగా ఉంటూ, నిజాయితీగా ప్రజలకు సేవలందించాలని తెలిపారు. డయల్ 100 ను విరివిగా వినియోగించుకుంటూ ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది అందరు తమ తమ పోలీస్టేషన్ల పరిధిలో ఉండే విధంగా చూసుకోవాలని ,సిబ్బంది అందరికీ అన్ని విధులకు పూర్తి పరిజ్ఞానాన్ని కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాల ఏర్పాటను ప్రజలకు వివరించి ప్రతి గ్రామంలో ప్రజలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చైతన్యపరచాలన్నారు. ఎస్సైలు, సీఐలు,తమ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని సందర్శిస్థూ ప్రజలకు ఉన్న సమస్యలపై, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, మూఢనమ్మకాలు, డయల్ హండ్రెడ్ పై అవగాహన కల్పించి చైతన్యపరచాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారులను ప్రతిరోజు సమీక్షిస్తూ నేరస్థులకు కఠినమైన శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యం సేవించడం జరగకుండా చూడాలన్నారు. నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికడుతూ ఉండాలన్నారు. ఇసుక అక్రమ రవాణ, ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమంగా తరలించకుండా చూడాలన్నారు. వ్యభిచారం, గంజాయి, మటక, పేకాట ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చూడాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో బ్లూ కోర్ట్ విధులు, రిసెప్షన్ డ్యూటీ, కోర్టు డ్యూటీ అధికారులు కీలకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పి, ఉమా మహేశ్వరరావు, వనపర్తి సిఐ, క్రిష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, డిసిఆర్బి సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు



**మంచాల, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మంచాల మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు మరియు లోయపల్లి గ్రామ శాఖ కార్యదర్శి సిద్దగోని మహేష్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను అక్రమంగా ఆక్రమించిన రామోజీ రావు యాజమాన్యంపై చర్యలు తీసుకోకుండా, ఆ పేదలకు అండగా నిలిచిన సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీని అరెస్టు చేయడం సిగ్గుచేటు అని వారు పేర్కొన్నారు. 2006లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు 4 గ్రామాల పేద ప్రజలకు 20 ఎకరాల 4 గుంటల భూమిని ఇండ్ల స్థలాలుగా కేటాయించి, 580 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ భూమి రామోజీ ఫిల్మ్ సిటీకి ఆనుకొని ఉండటంతో, 2015లో రామోజీ యాజమాన్యం ఈ భూమిని తమకు అప్పగించాలని, పక్కనే 25 ఎకరాల భూమి ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఆ భూమిని ఇవ్వకుండా, 370 ఎకరాలను ఆక్రమించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ భూమి విషయంలో పేద ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు తమ హక్కుల కోసం పోరాటం చేశారు. ఈ క్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీతో పాటు జిల్లా కార్యదర్శి పి. యాదయ్య మరియు ఇతర నాయకులను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. యాచారం పోలీస్ స్టేషన్‌లో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి. సమేల్, జిల్లా కమిటీ సభ్యులు కిసరి నర్సిరెడ్డి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్ కారత్, సీపీఎం నాయకులు మెట్టు శివ, కవిత, పద్మ, జ్యోతి, తిరుపతమ్మ, సునీత, మునుగనూరు ఉమ, పార్వతమ్మలను అరెస్టు చేశారు. సీపీఎం నాయకులు ఈ అరెస్టులను ఖండిస్తూ, అక్రమంగా అరెస్టు చేసిన లబ్ధిదారులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు.

## సరూర్‌నగర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆకస్మిక తనిఖీ



**హైదరాబాద్, మార్చి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి బుధవారం సరూర్‌నగర్ మండలంలోని విక్టోరియా మెమోరియల్ హోమ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించాలని సూచించారు. గోలి శ్రీనివాసరెడ్డి పాఠశాలలో పర్యటించి, విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, నాణ్యతలేని సరుకులు ఉపయోగిస్తే తిరిగి పంపించాలని సూచించారు. పాఠశాలల్లో భోజనానికి సంబంధించిన లోపాలు ఉంటే, విద్యార్థులు మరియు వారి కుటుంబాలు జిల్లా డిఆర్డిఓ లేదా ఫుడ్ కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ లక్ష్మీ పార్వతి, మిస్ ఇన్‌చార్జ్ స్వరూప, శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. పాఠశాలలో నాణ్యమైన ఆహారం అందించడంపై పటిష్ఠ చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది.

## విజయ డైరీపై వ్యవసాయ కమిషన్ సమీక్ష సమావేశం

– పాల సేకరణ నుండి మార్కెటింగ్ వరకు సమగ్ర చర్చ




**హైదరాబాద్, మార్చి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** హైదరాబాద్ పట్టణంలోని బిఆర్ కే భవన్ లో నిర్వహించిన వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ కార్యాలయం సమీక్ష సమావేశంలో విజయ డైరీ కార్యకలాపాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో పాల సేకరణ, రవాణా, నాణ్యత, ప్యాకింగ్, మార్కెటింగ్ తదితర అంశాలు విస్తృతంగా సమీక్షించబడ్డాయి. లాభాలు, నష్టాలపై కూడా సమగ్ర చర్చ సాగింది. సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ మరియు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అధ్యక్షత వహించారు. విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి, రామ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, భవాని రెడ్డి, గడుగు గంగాధర్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, విజయ డైరీ సంస్థ జిఎం (మార్కెటింగ్) మధుసూదన్ రావు, పాడి రైతు నాయకుడు దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం పాల పరిశ్రమ సవాళ్లు, అవకాశాలు, మరియు నాణ్యతపై దృష్టి పెట్టింది. విజయ డైరీ వ్యవస్థ నూతన మైలురాళ్లను చేరుకునేందుకు అనుసరించవలసిన మార్గాలను ఈ చర్చలో నిర్ణయించారు. పాడి రైతుల భవిష్యత్తు అభివృద్ధి కోసం సమర్థమైన పథకాలను రూపొందించడానికి ఈ సమీక్ష ఉపయుక్తంగా నిలిచిందని అధికారులు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాత పారాయణం



**కర్మన్ ఘాట్, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో గోవిందు శ్రీనివాస్ అనిత దంపతుల నివాసంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి మాత పారాయణం కార్యక్రమం భక్తి ప్రపత్తులతో నిర్వహించబడింది. ఈ ప్రత్యేక కార్యక్రమం 100వ పారాయణాన్ని ప్రత్యేకతగా చాటుకుంది. అమ్మవారి పారాయణానికి హాజరైన మహిళలందరూ కలిసి ఆధ్యాత్మిక భావజాలాన్ని చాటుతూ పారాయణ బుక్కులను ఆవిష్కరించారు. ఈ బుక్కుల ఆవిష్కరణ కార్యక్రమం భక్తి జ్యోతిని ప్రగాఢంగా వెలుగులోనికి తెచ్చింది. అనంతరం పారాయణంలో పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది, ఇది సమాజ స్ఫూర్తికి ఒక సాక్ష్యం. ఈ కార్యక్రమానికి సంఘంలోని ప్రముఖులు హాజరై, భక్తి కార్యక్రమానికి మరింత దైవీయతను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కొండూరు విజయలక్ష్మి, కార్యదర్శి తెరటిపల్లి విజయలక్ష్మి , కోశాధికారి గోనూరు భారతి , ఆర్గనైజింగ్ సెక్రటరీ గుబ్బ శ్రీలక్ష్మి , జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల రోజ, ఆర్య వైశ్య సంఘం సెక్రటరీ ఆకుల రమాకాంత్ , ట్రెజరర్ గుబ్బ లింగేష్ , రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బిల్లకంటి కిరణ్ కుమార్, చంపాపేట్ జనరల్ సెక్రటరీ బచ్చు మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యరూపణతో భక్తుల మధ్య ఐకమత్యాన్ని ప్రతిబింబిస్తూ శ్రీవాసవి మాత ఆరాధనకు విశిష్ట స్థానం లభించింది. ఆర్యవైశ్య మహిళా సంఘం అందించిన ఈ సేవలు భక్తి మరియు సామాజిక ఐక్యతకు మార్గదర్శకంగా నిలుస్తాయి. రాబోయే పారాయణలు కూడా అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలియజేశారు.

## 1,75,000 /- రూపాయల ఎల్ఓసీ మంజూరు చేసిన ఎమ్మెల్యే జారె


**అశ్వారావుపేట మార్చి 26: (నీలగిరి ఎక్స్ ప్రెస్)** చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామానికి చెందిన ధారావత్ మహేష్ గారి కుమార్తె సాహితీ అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొందుతూ సర్జరీ నిమిత్తం అవసరమయ్యే ఖర్చు భరించలేక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కి తెలుపగా వెంటనే ప్రభుత్వం ద్వారా ఎల్ఓసీ రూపంలో ఒకలక్షాడెబ్బైఐదువేల రూపాయలు మంజూరు చేసి అట్టి చెక్కును ఈ రోజు ఉదయం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

## కల్వకుర్తి పట్టణంలో వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు



**కల్వకుర్తి, మార్చి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** శాంతి భద్రతలో భాగంగా, కల్వకుర్తి పట్టణ పరిధిలో స్థానిక ఎస్సై మాధవరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వెహికల్ తనిఖీలు చేపట్టారు. ఈ చర్యల ద్వారా సంఘవిద్రోహ శక్తులను అరికట్టడమే లక్ష్యంగా పోలీసులు అలర్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటీవల కల్వకుర్తి పట్టణంలో దొంగతనాలు ఎక్కువ కావడం మరియు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ తనిఖీలు ప్రజలలో భద్రతపై నమ్మకం కలిగించేలా ఉన్నాయి. ఇలాంటి ఆపరేషన్ల ద్వారా దొంగతనాలు మరియు సంఘవిద్రోహ శక్తుల కదలికలను అరికట్టవచ్చని స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాల అంశంలో, పోలీసులు తల్లిదండ్రులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. “మైనర్లకు వెహికల్స్ ఇవ్వడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి,” అని పోలీసు అధికారి సూచించారు. గతంలో ఇప్పటికే కౌన్సిలింగ్ మరియు రోడ్డు ప్రమాదాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల భద్రతకు భరోసా కల్పించడం, సంఘ నిరంతరం శాంతియుత వాతావరణాన్ని నిలిపిడి చేయడం వంటి పటిష్ట లక్ష్యాలతో పోలీసులు వీలైనంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి ఆపరేషన్లు మరింత విస్తృతంగా నిర్వహించాలని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి కలెక్టర్




**మార్చి 26 చింతపల్లి ప్రతినిధి (నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆరోగ్య సమస్యలు రాకుండా మహిళలు పౌష్టికారాన్ని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లయ పత్రి అన్నారు బుధవారం ఆమె చింతపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి రిజిస్టర్ సిబ్బంది హాజరు రిజిస్టర్ ఇన్ పేషంట్ల ఔట్ పేషెంట్లు మందులు ఇతర స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు ఓపి పేషెంట్లు వివరాలు డాక్టర్ శ్రీదేవి నీ అడిగి తెలుసుకున్నారు

# కల్వకుర్తిలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం విజయవంతం



**కల్వకుర్తి, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్ హాజరై న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం 100 రోజుల నిక్షయ్ శి విర్ పథకంలో భాగంగా నిర్వహించబడింది, మరియు నాట్కో ఫార్మాసిటికల్ కంపెనీతో సహకారం కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా, జిల్లా డిఎంహెచ్వో స్వరాజ్యలక్ష్మి పోషకాహార ప్రాధాన్యత గురించి వివరించారు. నూటికి నూరు శాతం క్షయ వ్యాధి నిర్మూలనలో పోషకాహార భరోసా ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమం న్యూట్రిషన్ మరియు వ్యాధి నిర్మూలన నడుమ సమర్థమైన వ్యవస్థను ఏర్పరచడాన్ని లక్ష్యంగా పెట్టుకుని కొనసాగింది. పలు ప్రముఖ వైద్యులు మరియు అధికారులు పాల్గొనడంతో కార్యక్రమానికి మరింత ప్రాముఖ్యత లభించింది. వీరిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం, క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ రాజశేఖర్, ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ బ్లె లీ తదితరులు ఉన్నారు. దీనికితోడు, నాట్కో ప్రతినిధి డాక్టర్ మదన్మోహన్, డిపిఓ రేణయ్య, వైద్య విభాగంలోని పర్యవేక్షణ సిబ్బంది కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సమిష్టి కృషి చేశారు.

# ఎంపీ వద్దిరాజు ప్రసంగానికి మంత్రి నిర్మలా సీతారామన్ స్పందన...



**న్యూఢిల్లీ మార్చ్ 26, (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రసంగానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ఎంపీ రవిచంద్ర బుధవారం రాజ్యసభలో బడ్జెట్ పై జరిగిన చర్చ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతుల లక్ష రూపాయల రుణాలను ఏక మొత్తంలో మాఫీ చేసి వ్యవసాయ రంగాన్ని గొప్పగా అభివృద్ధి చేశారని వివరించారు. ఈ సందర్భంగా సభలో ఉన్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ, కేసీఆర్ పాలనలో రైతులు, వ్యవసాయ రంగానికి మేలు జరిగిన మాట నిజమేనన్నారు. అయితే, కాంగ్రెస్ 2008, 2009 సంవత్సరాలలో రైతు రుణ మాఫీ గురించి హామీలిచ్చి తీరా అధికారంలోకి వచ్చాక నెరవేర్చలేదన్నారు. అదేవిధంగా 2023లో కాంగ్రెస్ 2లక్షల రుణ మాఫీ అంటూ ఊదరగొట్టి ఎన్నికలలో లబ్ధిపొందదని విమర్శించారు. అరకొరగా, కొద్ది మందికి మాత్రమే రుణాలు మాఫీ అయ్యాయని, చాలా వరకు కాగితాలకే పరిమితం కావడం జరిగిందన్నారు. దీంతో, రైతులు బ్యాంకుల నుంచి తిరిగి రుణాలు పొందలేని పరిస్థితులు నెలకొన్నాయని, తమ ప్రభుత్వం మాత్రం ఏటా 6వేల చొప్పున నేరుగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నదని నిర్మలా సీతారామన్ చెప్పారు.

# డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బీచని బాలకృష్ణ ఎంపిక



**కల్వకుర్తి, మార్చి 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బుధవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో జరిగిన ఎన్నికల్లో బీచని బాలకృష్ణ కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా విజయం సాధించారు. ఎన్నికల్లో బాలకృష్ణ తన ప్రత్యర్థి పాపిశెట్టి శ్రీనివాస్‌పై ఐదు ఓట్ల మెజార్టీతో విజయాన్ని అందుకున్నారు. పదిహేను రోజులుగా మిల్లర్స్ ఎన్నికల కోసం విస్తృత ప్రచారం జరిగింది. పోటీదారులు తమ విజయం కోసం ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి, తమ అభిప్రాయాలను వివరించి, తాము గెలిస్తే తీసుకురావలసిన మార్పులు గురించి తెలియజేశారు. మొత్తం 58 ఓట్లకు గాను 57 ఓట్లు పోలయ్యాయి. ఈ ప్రక్రియలో బాలకృష్ణ 31 ఓట్లను సాధించగా, పాపిశెట్టి శ్రీనివాస్ 26 ఓట్లను పొందడంతో, ఎన్నికల అధికారులు విజయభాస్కర్ మరియు వెంకట్ రెడ్డి లు బాలకృష్ణను విజేతగా ప్రకటించారు. బాలకృష్ణను కల్వకుర్తి తాలూకా రైస్ మిల్లర్స్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా, మిఠాయిలు పంపిణీచేయడం ద్వారా, బీచని బాలకృష్ణ విజయం సాధించడంపై మిల్లర్స్ సంఘం ఆనందం వ్యక్తం చేసింది. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. సభ చివరలో మాట్లాడుతూ, "పెద్దల సహకారంతో మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను," అని బాలకృష్ణ పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో మిల్లర్స్ అసోసియేషన్ మరింత శక్తివంతంగా పనిచేస్తుందని ఆశిస్తున్నామని సభ్యులు పేర్కొన్నారు.

# సిరిసనగండ్ల శ్రీ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం





– హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్

**చారకొండ, మార్చి 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సిరిసనగండ్ల గ్రామంలో శ్రీ సీతారామ స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు ఠాగూర్ బాలాజీ సింగ్ హాజరై, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై పలు కీలక సూచనలు చేశారు. సమావేశంలో జాతర నిర్వహణ ఏర్పాట్లతో పాటు భద్రతా చర్యలు, పారిశుద్ధత, ట్రాఫిక్ నియంత్రణ మరియు భక్తులకు మెరుగైన సౌకర్యాలపై ప్రత్యేకంగా చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక తయారుచేయాలని, జాతర విజయవంతం కావడానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అదనంగా, ఆర్థిక సహాయనిధులు, తాగునీటి వసతి, మెడికల్ క్యాంపులు, రోడ్డు మరమ్మతులు, లైట్ల ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిపారు. ప్రతి విభాగం బాధ్యతతో వ్యవహరించాలని, ప్రభుత్వ సహకారం పూర్తిగా అందుబాటులో ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు, సిఐ విష్ణువర్ధన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించి సుదృఢ చర్యలు తీసుకోవడం ద్వారా భక్తులకు మరింత మెరుగైన అనుభవాన్ని అందించాలని ప్రతి ఒక్కరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

# భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం

- గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనేది ప్రభుత్వ సంకల్పం
- ఇందులో భాగంగానే 10,954 మంది గ్రామ పాలన అధికారుల నియామకం
- లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలి
- ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు సాధించాము
- రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించాము
- భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు
- సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు
- ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి



**ములుగు,మార్చ్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. నూతన చట్టంతో త్వరలోనే భూ సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణగా మార్చేందుకు రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖతో పాటు రెవెన్యూ సేవలలో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం 10,954 మంది గ్రామ పాలన అధికారులను ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్ష, ఉద్యోగుల పోరాటానికి ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ శాఖలోకి గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలు అందించేందుకు మార్గం సుగమం అయ్యిందన్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు రెవెన్యూ శాఖ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు సాధించామని, రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్ల అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, జేసీలకు అధికారాలు ఉంటాయన్నారు.

భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే .. మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నాడు రైతులకు, ప్రజలకు దూరాభారమైన రెవెన్యూ సేవలు త్వరలోనే గ్రామ స్థాయిలోనే అందుతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ గారు మరియు ప్రభుత్వ పెద్దల, ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించిన రెట్టించిన ఉత్సాహంతో ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు.

**తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు...**
33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడంతో పాటు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారిగా 10,954 పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి అభివర్ణించారు.
అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పోజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తిరిగి మాతృశాఖలోకి తీసుకోవడం
తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలు అన్నారు. అలాగే పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం జరిగిందన్నారు. 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేసేందుకు శాయాశక్తుల కృషి చేస్తున్నామన్నారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాలను గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, జనగామ ఆర్డీవో గోపిరామ్, స్టేషన్ గన్పూర్ ఆర్డీవో వెంకన్న, హన్మకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, టీజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షులు పి.రాధ, టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్ల శ్రీనివాస్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్షులు కృష్ణ చైతన్య, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని తహశీల్దార్ లు, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీటీఏ, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీఆర్ఎస్ఏ కార్యవర్గ నేతలు ఇక్బాల్, అల్లం రాజు కుమార్, నాగేశ్వరరావు, విక్రమ్ కుమార్, విశ్వప్రసాద్, రంజిత్ కుమార్, రేణుక గిరిబాబు, సురేష్ బాబు, సమ్మయ్య, మేఘన, మమత తదితరులు పాల్గొన్నారు.



# క్రేజీ ఫోటోలు షేర్ చేసిన అర్జున్ రెడ్డి భామ..

## అందాలు అదుర్స్ అంటున్న అభిమానులు..

షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో షాలినికి విశేష గుర్తింపు లభించింది. తెలుగు మాట్లాడడం రానప్పటికీ, ఈ చిత్రంలో తన పాత్రకు ఆమె స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది. అర్జున్ రెడ్డి తర్వాత షాలిని తెలుగులో మహానటి, 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ఆమె తమిళ సినిమా 100% కాదల్ లో కూడా కనిపించింది. హిందీలో జయేష్‌భాయ్ జోర్దార్, మహారాజ్ చిత్రాలతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మహారాజ్ చిత్రంలో ఆమె నటన, ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే షాలిని. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



# నంబర్ల గురించి ఆలోచించను..

ది కేరళ స్టోరీ' కాంబినేషన్ రిపీట్ చేస్తూ దర్శకనిర్మాతలు సుదీప్తోసేన్, విపుల్ అమృత్‌లాల్ షా తెరకెక్కించిన చిత్రం 'బస్తర్: ది నక్సల్ స్టోరీ'. ఆదా శర్మ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయి విజయాన్ని అందుకోలేకపోయింది. తాజాగా ఈ పరాజయం గురించి ఆదా శర్మ మాట్లాడింది. 'హిట్ సినిమాలో నటించడం కంటే మంచి సినిమాలో నటించడాన్ని ఎక్కువ ఎంజాయ్ చేస్తా. నా పాత్రకు వందశాతం న్యాయం చేశానా, లేదా అనేది మాత్రమే ఆలోచిస్తా. ఒక సినిమా హిట్ అవ్వడానికి. ఫ్లాప్ అవ్వడానికి రకరకాల కారణాలుంటాయి. వాటి గురంచి నేను పట్టించుకోను. నా సినిమా ఎంత వసూలు చేసింది, అనే విషయాన్ని కూడా నేను పట్టించుకోను. నంబర్ల గురించి ఆలోచిస్తే పాత్రపై దృష్టి పెట్టలేం. 'ది కేరళ స్టోరీ' చేస్తున్నప్పుడు అది ఇంత హిట్ అవుతుందని ఊహించి నేను చేయలేదు. కానీ అలా జరిగిపోయింది. లేడీ ఓరియెంటెడ్ మూవీ అయినప్పటికీ 778కోట్లు రాబట్టింది. 'బస్తర్' రిజల్ట్ ఇలా ఉంటుందని అనుకోలేదు. కానీ అలా జరిగిపోయింది.. దట్సాల్.' అంటూ అందంగా నవ్వేసింది ఆదా శర్మ.

# మత్తుకళ్లతో మతిపోగొడుతున్న శ్రియ రెడ్డి..

## లైకులు వర్షం కురిపిస్తున్న కుర్రాళ్ళు

శ్రియ రెడ్డి.. టెలివిజన్ ప్రెజెంటర్, వీడియో జాకీ గా చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ అమ్మడు ఎక్కవగా తమిళం, తెలుగు సినిమాల్లో నటించింది. అంతే కాదు మాజీ భారత టెస్ట్ క్రికెటర్ భరత్ రెడ్డి కుమార్తె ఆమె . శ్రియ తన నటనా జీవితాన్ని ప్రారంభించే వీడియో జాకీగా పనిచేసింది. ఈ బ్యూటీ 2002లో "సమురాయ్" అనే తమిళ చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగు, మలయాళ చిత్రాల్లో సుమారు డజను సినిమాల్లో నటించింది. "బ్లాక్" , "తిమిరు", "కంచివరం", "సలార్: పార్ట్ 1 – సీజ్‌ఫైర్" లాంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక తెలుగులో ఈ భామ మొదటి చిత్రం "అప్పుడప్పుడు". ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆతర్వాత "బ్లాక్" చిత్రంలో మమ్ముట్టితో కలిసి నటించడం ద్వారా మలయాళంలో మంచి గుర్తింపు పొందింది. శ్రియ 2008లో నటుడు మరియు నిర్మాత విక్రమ్ కృష్ణను వివాహం చేసుకుంది. విక్రమ్ కృష్ణ ప్రముఖ నిర్మాత G.K రెడ్డి కుమారుడు. అలాగే నటుడు విశాల్ కృష్ణ సోదరుడు. వివాహం తర్వాత ఆమె తన భర్తతో కలిసి సినిమా నిర్మాణంలోకి కూడా అడుగుపెట్టింది. ఇటీవల "సలార్" చిత్రంలో రాధా రామ పాత్రలో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆమె తదుపరి పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో కూడా కనిపించనుంది. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ బ్యూటీ.



# దేవుడి గురించి త్రివిక్రమ్- అల్లు అర్జున్ సినిమా..

## మైథాలజీ పైనే అని నిర్మాత క్లారిటీ..!




ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టులు రూపొందుతున్నాయి. బడా హీరోలందరు కూడా పాన్ ఇండియా సినిమాలే చేస్తున్నారు. అయితే పుష్ప2తో సంచలన విజయం సాధించిన అల్లు అర్జున్ చేయబోయే నెక్ట్స్ ప్రాజెక్ట్ ఏంటనే సందేహం అందరిలో ఉంది. అయితే అట్లీతో చేస్తాడు అని ఒక టాక్ నడుస్తుండగా, లేదు లేదు త్రివిక్రమ్‌తో చేస్తాడు అని మరో టాక్ ఉంది. అయితే గతంలో అల్లు అర్జున్ త్రివిక్రమ్ కాంబినేషన్లో వచ్చిన చిత్రం జులాయి. ఈ సినిమా అప్పట్లో మంచి విజయం సాధించి బాక్స్ ఆఫీస్ దగ్గర భారీ వసూళ్లు రాబట్టింది. ఇక ఆ తర్వాత వచ్చిన సన్నాఫ్ సత్యమూర్తి ఈ ఇద్దరి కాంబోలో తెరకెక్కగా, ఈ చిత్రం కూడా మంచి వసూళ్లే రాబట్టింది. ఇక వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన మూడవ సినిమా అలా వైకుంఠపురంలో చిత్రం కాగా, ఈ మూవీ ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్ ఎప్పుడు ఎప్పుడు వస్తుందా అని అందరూ ఎదురుచూస్తూ ఉన్నారు. అయితే బన్నీ గత ఆరు సంవత్సరాలుగా పుష్ప ఫ్రాంచైజీతో బిజీగా ఉన్న నేపథ్యంలో వీరిద్దరి కాంబోకి కాస్త సమయం పట్టింది. అయితే త్రివిక్రమ్, అల్లు అర్జున్ కాంబినేషన్లో సినిమా సెట్స్ పైకి వెళ్లడానికి సిద్ధంగా ఉందని, నిర్మాత నాగవంశీ తెలియజేయడమే కాకుండా.. ఈ సినిమా మొదటి వీడియో గ్లిమ్స్ కూడా విడుదల చేశారు. ఇందులో ఈ సినిమా ఎంతో గ్రాండ్ స్కేలుగా నిర్మించబడుతుందో తెలియజేశారు. పురాణాల్లో ఎవ్వరికీ తెలియని కథను త్రివిక్రమ్ రాస్తున్నాడట. ఆ గాడ్ పేరు అందరూ విని ఉంటారని, కానీ ఆ గాడ్ జీవితంలో జరిగిన కథ మాత్రం ఎవ్వరికీ తెలియదని, ఆ కథనే తాము తెరకెక్కిస్తున్నామని అన్నాడు నాగవంశీ. అంటే అప్పట్లో వచ్చిన గాడ్ ఆఫ్ వార్ రూమర్ నిజమే అన్నట్టుగా కనిపిస్తోంది. కార్తికేయ స్వామి కథను త్రివిక్రమ్ రాస్తున్నాడని, దక్షిణాదికి ఆయన రాక.. ఇక్కడ ప్రజల్ని కాపాడేందుకు ఆయన రాక వెనుకున్న కారణం వంటి విషయాలని చిత్రంలో చూపించబోతున్నారని కొద్ది రోజుల క్రితం ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు నాగవంశీ మాటలని బట్టి చూస్తుంటే గాడ్ ఆఫ్ వార్ సినిమానే వారు తెరకెక్కిస్తున్నారా అనే అనుమానాలు అందరి మదిలో మెదులుతున్నాయి. కథ ఇంకా పూర్తి కాకపోవడం, స్క్రిప్ట్ ఇంకా రెడీ కాకపోవడంతో బన్నీ .. అట్లీతో సినిమా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.